హోటళ్లు, సూపర్ మార్కెట్ల తనిఖీ

కామారెడ్డి, జూలై 25 : కామారెడ్డి పట్టణంలోని పలు హోటళ్లు, సూపర్ మార్కెట్లను ఫుడ్ సేఫ్టీ అధికారిణి సునీత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో పరిశుభ్రత పాటించని వారికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుకాణాల్లో కాలపరిమితి ముగిసిన తినుబండారాలను విక్రయించొద్దని, పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.ఏ.ఖలీల్ పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ

భిక్కనూరు, జూలై 25 : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎన్సీడీ బృందం గురువారం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా ఎన్సీడీ అధికారిణి శిరీష మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్సీడీ జిల్లా కో ఆర్డినేటర్ సిద్దరామేశ్వర్ రావు, మండల వైద్యాధికారి హెమిమా, ఆరోగ్య విస్తర్ణ అధికారి వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాందాపూర్‌లో గ్రామసభ

బీబీపేట్, జూలై 25 : వర్షాలు కురుస్తున్నందునా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ అన్నారు. బీబీపేట మండలంలోని మాందాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామసభ ఏర్పాటు చేశారు. బహిరంగా మల విసర్జన రహిత గ్రామం చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుబాయి, ఏఈవో సాగర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, కారోబార్ నవీన్ పాల్గొన్నారు.

షీ టీంపై విద్యార్థులకు అవగాహన

దోమకొండ, జూలై 25 : దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కళా బృందం షీ టీంపై కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్లు 100, 108, 1930, 181లకు, షీ టీం నంబరు 8712686094కు ఫోన్ చేయాలని సూచించారు. కళాబృందం సభ్యులు ప్రభాకర్, శేషారావు, సాయిలు, దోమకొండ ఎస్ఎచ్‌వో సుబ్రహ్మణ్య చారి, సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రుణమాఫీ 'గాయత్రి' రైతులకే చెందాలి

రామారెడ్డి, జూలై 25: ప్రభుత్వం చేసిన రుణమాఫీ గాయత్రి షుగర్స్‌లోని రైతులకే చెందాలని మాజీ జడ్పీటీసీ నారెడ్డి మనోహర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల పేరుతో అక్రమంగా రుణాలు తీసుకున్న గాయత్రి షుగర్స్ యాజమాన్యంపై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నేడు, రేపు స్పాట్ కౌన్సెలింగ్

రామారెడ్డి, జూలై 25: మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్‌లో మిగిలిన సీట్ల కోసం 26, 27వ తేదీల్లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.శివరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-26 విద్యాసంవత్సరంలో బాలికల కోసం 26న ధర్మారంలో, బాలురకు 27న భిక్కనూర్‌లో స్పాట్ కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

ఘనంగా బోనాల పండుగ

ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

నస్రుల్లాబాద్, జూలై 25 : మండలంలోని మైలారంలో గురువారం బోనాల పండుగ ను ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామం నుంచి మైసమ్మ ఆలయం వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం మైసమ్మకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ సాయిలు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయం వద్ద ఊరపండగ, జాతర నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Kamareddy Branch, Dist.Kamareddy agreed to accord Loan to **Borrower: Mohammed Anwar Shareef** S/o. Mohammed Yaqub Shareef, age 37 Yrs, Occ: Business, R/o H.No.3-103/4, Mumbajipet Thanda (V), Bhavanipet Post, Lingampet (M), Kama reddy (Dist) mortgage of the schedule referred property of Mohammed Anwar Shareef & Voddepally Srinivas (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **6 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Open land lies in Sy Nos 203/6B/1B & 203/6B/1C admeasuring the total area of which 211.75 Sq.Yds equivalent to 177.0 Sq.Mtrs situated at Sarampally, Kamareddy Town & District, under Kamareddy Municipal Council (Previously Under Sarampally Grama Panchayat), Registration Sub Dist. Kamareddy and Registration District Nizamabad. **Bounded as below: North:** Land of B.Prakash, **South:** Land of Neighbours, **East:** Old N.H.7 Road 150 feet wide, **West:** Land of Chatla Sanjeev

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **MUKKA SWATHI W/O MUKKA VIJAY KUMAR,** aged about 36 Years, Occ: house wife, R/o H.No. 5-3-780, Vidyanagar Colony, Kamareddy Town & District, mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **6 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

Southern Portion of Open Plot No. 13, lies in Sy.No. 143/6A & 145/1, vide T.L.P.no. 13/2010/DTCPO/NZB, admeasuring North to South: 18.0 Feets, and East to West: 50.0 Feets, and the total area of which 900.0 Sq.Feets, (100.0 Sq.Yards0, equal to 83.6 Sq.Mtrs., situated at Devanpally, Kamareddy Town & District. (Subject matter to the Regd.Sale Deed Deed Doct No. 11032/2021 Dtd. 29.11.2021 SRO Kamareddy)

Bounded as below: North: Remaining Portion of Open Plot No. 13 **South :** 33.0 Feet wide Road, **East:** Open Plot No. 12 **West:** 33.0 Feet wide Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to **Kandi Sarika W/o. Vinod Kumar,** Aged 28 Yrs, Occ:Business, R/o. H.No.5-67, Shivaram Mandir Road, Doma konda Village, Domakonda Mandal, Kamareddy Dist.mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **6 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY - A

That the Open plot No.243 in Sy.No.61, Ward No.2 admeasuring North to South 24' feet, East to West 55' fts, the total area of Plot is 1320 Sq.fts equal to 146.8 Sq.Yds situated at Domakonda Village, Domakonda Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Domakonda, under the Jurisidiction of Regn.Sub Dist Domakonda, Regn. Dist.Nizamabad

Bounded as below: North: Open plot No.244, **South:** Open plot No.242 **East:** Open Plot No.239, **West:** Road 33' feets.

SCHEDULE OF THE PROPERTY - B

That the Open plot No.244 in Sy.No.61, Ward No.2 admeasurig North to South 24' feet, East to West 55' fts the total area of Plot is 1320 Sq.fts equal to 146.8 Sq.yds situated at Domakonda Village, Domakonda Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Domakonda, under the jurisdiction of Regn.Sub Dist Domakonda, Regn. Dist Nizamabad.

Bounded as below: North: Open plot No.245, **South:** Open plot No.243 **East:** Open Plot No.240, **West:** Road 33' feets.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

తెరిపివ్వని వర్షం

కామారెడ్డిలోని విద్యానగర్ కాలనీలో రోడ్డుపై కూలిన చెట్టు

గాంధీనగర్‌లో కూలిన ఇల్లు

మాచారెడ్డి మండలంలో విరిగిపోయిన విద్యుత్ స్తంభం

కామారెడ్డి/బీబీపేట్/లింగంపేట/భిక్కనూరు/మాచారెడ్డి/మద్నూర్/బిచ్కుంద/డోంగ్లీ, జూలై 22 : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మూడు, నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కామారెడ్డి పట్టణంతో పాటు పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. కామారెడ్డిలోని 47వ వార్డులో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయాయి. పలు ఇండ్లల్లోకి వర్షపు నీరు రావడంతో కాలనీ వాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లారు. ఇండ్లు కూలిన వారికి ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలని కోరారు. విద్యుత్ నగర్ కాలనీలోని దుర్గామాత చౌరస్తా వద్ద వర్షపు నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీబీపేట్ మండలంలోని జనగామ, మాందాపూర్ గ్రామాల్లో రెండు ఇండ్లు పాక్షికంగా కూలినట్లు ఆర్ఐ అజయ్‌కుమార్ తెలిపారు. లింగంపేట మండలం గాంధీనగర్ గ్రామంలో ఓ ఇల్లు కూలిపోయిందని తహసీల్దార్ నరేందర్ తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు బోనాల్‌తండా, శెట్పల్లి సంగారెడ్డి, గాంధీనగర్, పోల్కంపేట గ్రామాల్లో ఒక్కో ఇల్లు చొప్పున కూలిపోయాయని తెలిపారు. భిక్కనూరు మండలం మోటాట్‌పల్లిలో మూడు ఇండ్లు కూలిపోయాయని ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డి తెలిపా రు. మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్ తండా, ఎక్స్‌రోడ్‌లోని వీక్లిమార్కెట్‌లో వర్షానికి విద్యుత్ స్తంభం నేలకూలింది. వెంటనే విద్యుత్ అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టారు. మద్నూర్ మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురిసింది. పెద్దశక్కర్గకు వెళ్లే రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడి నీరు నిలిచి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. బిచ్కుందలోని పిట్ల గంగాధర్ ఇల్లు వర్షానికి కూలిపోయింది. గ్రామ ప్రత్యేకాధికారి సురేశ్, ఎంపీడీవో గోపాలకృష్ణ స్పందించి సహాయక చర్యలను చేపట్టారు. డోంగ్లీ మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

బడ్జెట్‌ను నిరసిస్తూ బీజేపీ శ్రేణుల నిరసన

కామారెడ్డి, జూలై 25 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కామారెడ్డి పేరు ఎత్తలేదని బీజేపీ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కామారెడ్డికి ఏ రకంగా కూడా నిధులు కేటాయించలేదన్నారు. జిల్లాలో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ జిల్లాకు ఎలాంటి నిధులు తీసుకరాకపోవడం సిగ్గు చేటని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కామారెడ్డికి గాడిద గుడ్డు ఇచ్చిందని అన్నారు. రైతులకు ఎలాంటి లాభం లేని బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మారెడ్డి, నరేందర్ రెడ్డి, విపుల్ జైన్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎన్ కంపెనీ వ్యర్థాలపై ఫిర్యాదు

భిక్కనూరు, జూలై 25 : వ్యర్థాలను వదులుతున్న ఎంఎస్ఎన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవహక్కుల కమిటీ అధ్యక్షుడు మహ్మద్ యా సిన్, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డికి మానవ హక్కుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మర్రి మహిపాల్ గురువారం ఫిర్యాదు చేశారు. 18 గ్రామాల ప్రజలకు ఈ వ్యర్థాలతో ప్రాణహాని ఉందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీ నర్సయ్యగౌడ్ రామచంద్రన్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో సరిఫికెట్

బాన్సువాడ రూరల్, జూలై 25 : శ్రీరాంనారాయణ్ ఖేడియా (ఎస్ఆర్ఎన్‌కే) ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రతిష్టాత్మకమైన ఐఎస్‌వో (ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్ ఆర్గనేషన్) సర్టిఫికెట్ గురువారం లభించింది. సంస్థ ప్రతినిధులు కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, మౌలిక సదుపాయాలు, ల్యాబ్ నిర్వహణ, డిజిటల్ లైబ్రరీ, క్రీడా మైదానం, కంప్యూటర్ ల్యాబ్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. అటనామస్ కళాశాలగా గుర్తింపు పొందిన ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ కళాశాలకు ఐఎస్‌వో సరిఫికెట్‌ను జారీ చేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య సరిఫికెట్‌ను ప్రిన్సిపాల్ గంగాధర్‌కు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ముస్తాఫా, అధ్యాపకులు శ్రీనివాస్, విఠల్, శంకర్‌రావు, అంబయ్య, బాలరాజు, వినయ్‌కుమార్, చిరంజీవి, కృష్ణ, అనిత, శ్రీదేవి, పద్మ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వారోత్సవాలు

ఉద్యోగులకు బహుమతులు అందజేస్తున్న డిపో అధికారులు

కామారెడ్డి, జూలై 25 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలను గురువారం డిపో మేనేజర్ ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా ఆర్టీసీ ప్రాంతీయ అధికారి జానారెడ్డి, డిప్యూటీ రీజనల్ అధికారిణి సరస్వతీ, జిల్లా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు హాజరయ్యారు. డిపో ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. డిపో సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టు 3న జాబ్‌మేళా

కామారెడ్డి, జూన్ 13 : కామారెడ్డి జిల్లాలో సాఫ్ట్‌వేర్ రంగంలో హెచ్‌సీఎల్ టెక్ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రాం కోసం సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ గ్రూప్‌లో ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఆగస్టు 3న ఉదయం 9 గంటలకు ప్రభుత్వం డిగ్రీ కళాశాల(బాలికల) బాన్సువాడలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 8074065803, 97016 65424 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

తప్పిపోయిన బాలుడి లభ్యం

కామారెడ్డి, జూలై 25 : కామారెడ్డి పట్టణంలో తప్పిపోయిన ఓ బాలుడు బాలల సంరక్షణ అధికారుల ఆధీనంలో ఉన్నాడని జిల్లా సంక్షేమ అధికారి బావయ్య తెలిపారు. ఈ నెల 17వ తేదీ రాత్రి 11.43 గంటలకు కొత్త బస్టాండ్ సమీపంలోని పండ్ల దుకాణం వద్ద ఆ బాలుడిని గుర్తించి 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కు సమాచారం అందించారని తెలిపారు. ఈ అబ్బాయికి వినికిడి లోపం ఉండడంతో మాట్లాడలేకపోతున్నాడని అన్నారు. ప్రస్తుతం ఈ అబ్బాయి పిల్లల సంరక్షణ అధికారుల ఆధీనంలో ఉన్నాడని తెలిపారు. ఈ అబ్బాయికి సంబంధించి వివరాలు ఇప్పటివరకు తెలియలేదని, కుటుంబ సభ్యులు ఎవరైనా ఉన్నట్లయితే పూర్తి ఆధారలతో కామారెడ్డిలోని వివేకానంద కాలనీ, ప్రియా టాకీస్ రోడ్ బాల రక్ష భవన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

'చికోటి ప్రవీణ్‌పై కేసు నమోదు చేయాలి'

మాచారెడ్డి, జూలై 25 : చికోటి ప్రవీణ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసీటీ కేసు నమోదు చేయాలని కోరూతూ మాచారెడ్డి బహుజన సంఘం నాయకులు గురువారం ఎస్సై అనిల్‌కు ఫిర్యాదు చేశారు. బహుజన సేన జిల్లా అధ్యక్షుడు అల్లం దేవసంజీవ్ మాట్లాడారు. కదిరె కృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించి ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. బహుజన సేన నాయకులు రాంచం ద్రం, సత్యం, హరీశ్, నరేశ్, అమర్ పాల్గొన్నారు.

నేడు భిక్కనూరుకు ఎమ్మెల్యే రాక

భిక్కనూరు, జూలై 25 : మండల కేంద్రానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రానున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేశ్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు.

పీజేఆర్ విజయకేతనం

తేజ

రమ్య

శ్రావణ్ కుమార్

కామారెడ్డి, జూలై 25 : తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్-2, 4 ఫలితాల్లో పీజేఆర్ డిగ్రీ కళాశాల విజయకేతనం ఎగరవేసింది. అత్యధిక ఉత్తీర్ణత శాతంతోపాటు అన్ని విభాగాల్లో యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారు. 2 సెమ్ ఫలితాల్లో బీకాం విద్యార్థిని తేజ 9.72, 4వ సెమిలో బీజెడ్‌సీలో శ్రావణ్‌కుమార్‌కు 9.72, 2వ సెమ్‌లో ఎంపీసీఎస్‌లో రమ్య 9.64 సాధించారు. 9.0కిపైగా 50 మంది విద్యార్థులు సాధించారు. వీరిని కళాశాల చైర్మన్ గురువేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్‌గౌడ్, అధ్యాపకులు అభినందించారు.

వానకాలంలో అప్రమత్తంగా ఉండాలి

- గ్రామాల్లో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా చూడాలి
- పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశంలో అధికారుల సూచన

ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న ఆర్డీవో మన్నె ప్రభాకర్

గాంధారిలో డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్

ఎల్లారెడ్డి, జూలై 25: వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానకాలంలో కలుషిత నీటి ద్వారా వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం మత్తమాల పీహెచ్‌సీ వైద్యుడు శరత్‌కుమార్ మాట్లాడుతూ.. నీటి ద్వారా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. క్లోరినేషన్ చేసిన నీటిని తాగాలన్నారు. సమావేశంలో ఎంపీవో ప్రకాశ్, హెచ్ఈ దస్తీరాం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి..

బీబీపేట్, జూలై 23: రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున అందరూ గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఎంపీడీవో పూర్ణ చంద్రోదయరావు తెలిపారు. బీబీపేట ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆర్ఐ అజయ్ కుమార్, ఎంపీవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్, జూలై 25: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల అధికారులు ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీవో సూర్యకాంత్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారీ వర్షపాతం, రక్షిత నీటి సరఫరా, సాగుచేస్తున్న పంటలు, ప్రకృతి వైపరీత్యాలపై మండల స్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ దశరథ్, ఎంపీవో లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏవో నదీముద్దీన్, ఏపీవో సుదర్శన్, ఎస్సై కోనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టం జరుగకుండా చూడాలి..

గాంధారి, జూలై 25: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్ సూచించారు. గాంధారి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఏవో నరేశ్, ఎంపీవో లక్ష్మీనారాయణ, మెడికల్ ఆఫీసర్ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 25: ఎల్లారెడ్డిలో ఆదివారం నిర్వహించే ముత్యాల పోచమ్మ బోనాల పండుగకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు పాండ్రె వినోద్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రశాంత్‌గౌడ్, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, ఆరీఫ్, గాదె తిరుపతి తదితరులు ఉన్నారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే పలారం బండి జాతరకు రావాలని ఎమ్మెల్యేను మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆహ్వానించారు. ప్రత్యేక అతిథిగా బిత్తిరి సత్తి వస్తున్నారని మాజీ చైర్మన్ తెలిపారు.

రోగులను కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు పంపించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రభుకిరణ్

లింగంపేట, జూలై 25: సీజనల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం రోగులను కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు పంపాలని వైద్యారోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి ప్రభుకిరణ్ సూచించారు. లింగంపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రైవేటు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రైవేటు ల్యాబ్‌లో నిర్వహించిన రక్త పరీక్షల్లో డెంగీ పాజిటివ్ అని తేలితే.. వారిని తప్పకుండా ప్రభుత్వ దవాఖానకు పంపించాలన్నారు. ప్రైవేటు వైద్యులు డెంగీకి చికిత్స చేయొద్దన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ జ్వర సర్వే నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో జిల్లా మాస్ అధికారులు వేణు, పద్మజ, మండల వైద్యాధికారిణి హిమబిందు, ఎంపీవో మలహరి, సీహెచ్‌వో రమేశ్, యాదగిరి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

గాంధారి, జూలై 25: వర్షాలు కురుస్తున్నందున పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఏవో నరేశ్ రైతులకు సూచించారు. మండలంలోని దుర్గం గ్రామ శివారులో రైతులు సాగుచేస్తున్న మక్క, సోయా, పత్తి పంటలను ఆయన గురువారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏఈవో కరుణేశ్వర్, రైతులు ఉన్నారు.

పెద్దకొడప్‌గల్ ఎంపీవోగా లక్ష్మీకాంత్‌రెడ్డి

పెద్దకొడప్‌గల్, జూలై 25: మండల పరిషత్ అధికారిగా లక్ష్మీకాంత్‌రెడ్డి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం బాధ్యతలను చేపట్టారు. ఆయన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎంపీవోగా బాధ్యతలను చేపట్టిన లక్ష్మీకాంత్‌రెడ్డితోపాటు బదిలీపై వెళ్తున్న సూర్యకాంత్‌కు సిబ్బంది శాలువాలు కప్పి సత్కరించారు.

లింగంపేట నాయబ్ తహసీల్దార్ బదిలీ

లింగంపేట, జూలై 25: మండల నాయబ్ తహసీల్దార్ చంద్రరాజేశ్ బదిలీపై కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్లు రెవిన్యూ సిబ్బంది గురువారం తెలిపారు. ఆరు సంవత్సరాలుగా ఆయన లింగంపేటలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లగా.. ఆయన స్థానంలో పిట్లం మండల నాయబ్ తహసీల్దార్ సంగమేశ్వర్ లింగంపేటకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

రౌడీ షీటర్ అరెస్టు

నాగిరెడ్డిపేట, జూలై25: గోపాల్‌పేటలో భూకబ్జాలకు పాల్పడుతున్న గ్రామానికి చెందిన ర